క్లుప్తంగా

నాలుగు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పోరుమామిళ్ల : పోరుమామిళ్లలో 33 కేవీ, 11 కేవీ ఫీడర్లల్లో బుధవారం నుంచి పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున నాలుగు రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డీఈఈ రవిచంద్రశేఖర్, ఏఈఈ వెంకట మహేష్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు కల్చరల్ : శివాలయంలో దసరా సందర్భంగా మహిషాసుర మర్ధిని అలంకారంలో ఉన్న అమ్మవారిని మంగళవారం కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, శివాలయం మాజీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి దర్శించుకున్నారు. వారికి ఉత్సవ కమిటీ వారు శాలువా కప్పి సత్కరించి ప్రసాదాన్ని అందించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

బద్వేలు అర్బన్ : క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందుతాయని మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీవీఆర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న భగత్‌సింగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

3న మండల సమావేశం

మైదుకూరు : మైదుకూరు మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 3న ఉదయం 10.30 గటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కేవీ శ్రీధర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశంలో తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, రెవెన్యూ, గృహ నిర్మాణం , పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, ప్రాథమిక విద్య, విద్యుత్, గ్రామీణ ఉపాధి హామీ పథకం , పశుసంవర్ధకశాఖ, స్త్రీ శిశుసంక్షేమ శాఖ, నీటి పారుదల తదితర శాఖల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

ప్రొద్దుటూరు : పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించామని, పండుగ చేసుకోండని ప్రజలకు తెలిపేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 16న కర్నూలు, నంద్యాలలో పర్యటించనున్నారన్నారు. షాంపులు, సబ్బులు, పౌడర్లు వంటి వాటిపై జీఎస్టీ ఎత్తివేశామని చెబుతున్నారని, దాని వల్ల ప్రజలకు ఉపయోగం లేదన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్‌లపై జీఎస్టీని ఎత్తివేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రాయలసీమకు బుందేలు ఖండ్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం ఏరియా కార్యదర్శి శేఖర్, డీవైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ అధ్యక్షత వహిస్తారని, సభ్యులు హాజరు కావాలని కోరారు.

దుర్గామాతా.. కరుణించు తల్లీ..



ప్రొద్దుటూరు : శివాలయంలో మహిషాసురమర్ధిని దేవి


దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పలు ఆలయాల్లో అమ్మవారు మహిషాసురమర్ధిని దేవిగా, దుర్గాదేవిగా, కాళింగమర్ధినిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. రాక్షసులను సంహరించే విధంగా అమ్మవారు భక్తులకు కన్నుల విందు చేశారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్ధిని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. కొండ గుహలో అస్తిపంజరాలు, కపాలాల మధ్య సింహ వాహనంపై కొలువైన అమ్మవారు రాక్షసులను సంహరిస్తున్న సెట్టింగ్ అందరినీ ఆకట్టుకుంది. రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, మోడంపల్లె పెద్దమ్మతల్లి ఆలయం, రాజరాజేశ్వరిదేవి ఆలయం, చౌడేశ్వరిదేవి ఆలయాల్లో మహిషాసురమర్ధినిదేవిగా, చెన్నకేశవస్వామి ఆలయంలో కాళింగమర్ధినిదేవిగా, ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. – ప్రొద్దుటూరు కల్చరల్



ప్రొద్దుటూరు : రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో మహిషాసుర మర్ధినిదేవి



ప్రొద్దుటూరు : చెన్నకేశవస్వామి ఆలయంలో కాళింగమర్ధిని



ప్రొద్దుటూరు : ముక్తిరామలింగేశ్వర స్వామి ఆలయంలో దుర్గాదేవి




ప్రొద్దుటూరు : మోడంపల్లె పెద్దమ్మతల్లి ఆలయంలో మహిషాసురమర్ధిని దేవి



ప్రొద్దుటూరు : రాజరాజేశ్వరిదేవి ఆలయంలో మహిషాసురమర్ధిని దేవి



బద్వేలు : అమ్మవారిశాలలో మహిషాసుర మర్ధినీ దేవి అలంకారం



బద్వేలు : కోదండ రామాలయంలో లక్ష్మీదేవి అలంకారం



కలసపాడులో మహిషాసురమర్ధినిదేవి అలంకారంలో అమ్మవారు



పోరుమామిళ్ల : మహిషాసుర మర్ధిని దేవి అంకారంలో కోట పోలేరమ్మ



పోరుమామిళ్ల : అమ్మవారిశాలలో మహిషాసుర మర్ధినిదేవిగా వాసవీమాత



మైదుకూరు: మహిషాసుర మర్ధినిదేవి అలంకారంలో వాసవి మాత



నరసాపురం లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో మహిషాసురమర్ధిని దేవి



దువ్వూరు అమ్మవారిశాలలో మహిషాసుర మర్ధిని దేవి



బ్రహ్మంగారిమఠం : మహిషాసురమర్ధినిదేవి అలంకారంలో ఈశ్వరీమాత

దళితవాడలపై వివక్ష చూపితే సహించం

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని దళితవాడల అభివృద్ధిని పట్టించుకోకుండా దళితవాడలపై వివక్ష చూపితే సహించమని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.బాలు పేర్కొన్నారు. సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపాలెం దళితవాడలో వారు పర్యటించి మాట్లాడారు. లక్ష్మీపాలెం దళితవాడలో సరైన రోడ్లు, వీధిలైట్లతో పాటు సక్రమంగా తాగునీటి సరఫరా జరగడం లేదన్నారు. లక్ష్మీపాలెం దళితవాడ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి.వెంకటరమణ, పట్టణ సహాయ కార్యదర్శి నాగరాజు, పట్టణ నాయకులు మునిరత్నం, కాలనీవాసులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ కార్యకర్తలకు మనోధైర్యం



డిజిటల్ బుక్ క్యూ ఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కలసపాడు : డిజిటల్ బుక్ కార్యకర్తలకు మనోధైర్యమని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకనగు రివిరెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎ.వి.భాస్కర్‌రెడ్డి, పులివీరారెడ్డి, కె.సుబ్బారెడ్డి, జె.సింగరయ్య, థామస్, రాంబాబు, మస్తాన్‌వలి, అనిల్‌రెడ్డి, ఎన్.భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, ఓబుల్‌రెడ్డి, జయన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్ గడువు పొడిగింపు

పోరుమామిళ్ల : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులలో చేరేందుకు ప్రవేశ గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ శామ్యూల్ డేవిడ్ రాజ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ గడువు తేదీని రెండవ ఫేస్ భాగంగా సవరించిన షెడ్యూల్ మేరకు రిజిస్ట్రేషన్ అక్టోబర్ మూడవ తేదీ నిర్ణయించినట్లు చెప్పారు. అక్టోబర్ 4 సర్టిఫికెట్ల వెరిఫికేషన్, అక్టోబర్ 6 వెబ్ ఆప్షన్ల నమోదు, అక్టోబర్ 7 ఆప్షన్లలో సవరణ, అక్టోబర్ 10 సీట్ల కేటాయింపు, అక్టోబర్ 11 కళాశాలలో రిపోర్టింగ్ అని ఆయన వివరించారు.

మహిళలకు దుస్తుల పంపిణీ

పోరుమామిళ్ల : రామాయపల్లె యానాదికాలనీకి చెందిన 40 మంది మహిళలకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దశరా పండుగ సందర్భంగా దుస్తులు అందచేశామన్నారు. కొన్నేండ్లుగా దాతల సహకారంతో కాలనీ వాసులకు గతంలో నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, చెప్పులు, దుస్తుల, తినుబండారాలు, పిల్లలకు బ్యాగులు, నోటు పుస్తకాలు అందజేయడంతో పాటు వారిలో చైతన్యం నింపే ప్రయత్నాలు చేశామన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



బ్రహ్మంగారి సన్నిధిలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలో వీరబ్రహ్మేంద్రస్వామికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు మఠం నిర్వాకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామికి పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీకన్యాకాపరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి శాల నూతన అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ ఆహ్వానం మేరకు అమ్మవారి శాలకు వచ్చారు. ఎమ్మెల్సీకి అమ్మవారిశాల కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కరెంట్ రమణారెడ్డి, అమగంపల్లె ప్రభాకర్‌రెడ్డి, సాగిశెట్టిపల్లె నరసింహారెడ్డి, మున్నెల్లి ప్రభాకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఎలిచర్ల నాగసుబ్బారెడ్డి, తిప్పన నాగార్జుననాయుడు, టీచర్ చంద్రహాసన్‌రెడ్డి, అమ్మవారి శాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయత పెంచడమే చెకుముకి లక్ష్యం



మాట్లాడుతున్న యుగంధర్

ప్రొద్దుటూరు కల్చరల్ : పిల్లల్లో శాస్త్రీయత పెంచడమే చెకుముకి సంబరాల లక్ష్యమని చెకుముకి ఎడిటోరియల్ బోర్డు మెంబర్ యుగంధర్ తెలిపారు. స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో మంగళవారం రాష్ట్రస్థాయి చెకుముకి ప్రశ్నపత్రాల వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చెకుముకి సంబరాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని, ఆలోచన విధానంలో తార్కికత మెరుగవుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శివరామ్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వివిధ స్థాయిలలో వారి టాలెంట్‌ను వెలికితీసే ప్రయత్నం చెకుముకి ద్వారా జరుగుతోందన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ఈ సంబరాల్లో సైంటిస్టులతో విద్యార్థుల ముఖాముఖి చర్చల ద్వారా వారిలో సైన్స్ పట్ల అభిరుచి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల చైతన్య, మహేంద్ర రెడ్డి, ప్రకాష్ రెడ్డి, జిలానీ బాషా, మాదాల రాము, సునీత, జిల్లా గౌరవ సలహాదారులు గోపినాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు సుబ్బయ్య, జేవీవీ నాయకులు తిరుమల కొండు, అల్లాబకాష్, మురళీ గుప్త, శివనాథ్, ఐదు జిల్లాల రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక మంగళ గౌరీ వ్రతం



మైదుకూరు : దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీపార్వతీ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం సామూహిక గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు మాధవాచార్యులు, లోకేశ్వరాచారి 108 మంది మహిళలతో మంగళగౌరీ వ్రతాన్ని చేయించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో ఉన్న మూలవిరాట్, దుర్గాదేవి అలంకరణలో ఉన్న పార్వతి దేవికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బెల్లం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ సింగయ్య గారి రామమోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.